పని ఒత్తిడివల్ల అలసటగా ఉంది. శ్రీమతి అందించిన చిరునవ్వుతో పావు అలసటను పారద్రోలి, బాత్ టబ్‌లో కూర్చున్నాను. చల్లని నీరు ఒంటి గిలి గింతలు పెడుతుంటే హాయిగా ఉం... అల సటంలా యెగిరి పోయింది.

“నీలా! నా సిగరెట్టు....” ఆ వాను నీల సిగరెట్టుతో వచ్చింది.

“సాకు కాక పోతే సిగరెట్టు యిప్పు డెందుకు?”

“ఇప్పుడేం కావాలో ఇవ్వరా గా,” వస్తువులు నా చేతిలో పెట్టి తుర్రు పారి పోయింది.

యిద్దరే. ఒకరు లుమెంషా, అనే సిటీలో ఉంటారు. మరొకరు కిత్వే అనే సిటీలో క్రొత్తగా యెవరయివా వచ్చారా?

“నో....నో....లేడీస్ ఫస్టుకూర్చోండి విత్ యువర్ పర్మిషన్'! అగ్గివుల్ల గీసిన శబ్దం అయింది. నా బెడ్ రూమ్‌కు డ్రాయింగు రూమ్‌కు పార్టిషనే. డ్రస్సు వేసుకుంటూ ఉంటే అతని గొంతు స్పష్టంగా విన్పించింది. కుతూహలం అణచుకో లేక అదరా. బాదరాగా, డ్రస్సు ముగించేసి వచ్చాను.

“హల్లో రవీ!” వచ్చిన వ్యక్తి అమాతం నన్ను వాటేసుకున్నాడు. పచ్చగా,

తమ్ముడూ ఉన్నారాయె.

“డోంట్ వర్రీ, నా కారులో సీసాలున్నాయి.తెస్తాను” అతనులేచిపోయాడు.

యెప్పటి మాట పదేండ్ల క్రితం మాట అందరం నల్గొండలో చదివే వారం. క్లాసులో లాస్ట్ వచ్చేవాడు హనుమాన్లు ఏ కాస్త సందు దొరికినా మిగిలిన విద్యార్థు అంతా కలిసి అతని నిక్కా బొడుచుకునే జుట్టు జడలుగా అల్లేవారు. క్లాసులో కునికి పాట్లు పడేవాడు. యెవరెంత అల్లరిపెట్టినా ఓ నవ్వు నవ్వి ఊరుకునే వాడు. ఓ రోజు తెలుగు క్లాసు అవుతుంది.

“తిక్కన ఏ సంవత్సరంలో జన్మిం

# యెగిరే మనిషి

మాదిరెడ్డి సులోచన

“నీలూ! పది నిమిషాల్లో వస్తాను. హాట్....హాట్ కాఫీ రడీగా ఉండాలి.” సిగరెట్టు పీల్చి పొగవదులుతూ కళ్లు మూసుకున్నాను.

“రవీ! నీ కోసం యెవరో వచ్చారు” నీల గొంతు విని తలెత్తాను.

“నీకు తెలియని వారెవరబ్బా”

“నాకేం తెలుసు? రవిగాడు గీడు అంటున్నాడు”.

“తెలుగు వాడా” నా ఆశ్చర్యానికి అంతులేదు. నా భార్య నన్ను పేరు పెట్టి పిలిచిందని మీరు ఆశ్చర్య పోకండి ఈ లైలు బండ్లతో విసిగి పేరు పెట్టి పిలిచే స్వాతంత్రము నేనే యిచ్చాను.

“నేను వచ్చే. నువ్వెళ్ళి మాట్లాడు తుండు” జాంబియా వచ్చిన ఈ ఏళ్లు నెలల్లో, నాకు తటస్థపడిన తెలుగువారు

బలంగా ఉన్న వ్యక్తిని పోల్చుకో లేక పోయాను. కాని నిటారుగా ఉన్న జుట్టు ఏవో జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చింది.

“ఏసీ! నువ్వు నన్ను గుర్తించలేదు కదూ? నేనురా హనుమాన్లుని”.

“నువ్వట్రా....యెంతమారిపోయావు. నీలా వీడు నా హైస్కూలు క్లాసు మేటు. మా యిద్దరిదీ నల్గొండ జిల్లాయే. అన్నాను నీలవంక చూస్తూ ఆమె చిరు నవ్వుతో తలాడించింది.

“రారా. కూర్చో” ఇద్దరం కన్సి సోఫాలో కూర్చున్నాం.

“నీలా కాఫీ పట్రా?”

“ఒరేయ్ కాఫీ ఏమిట్రా కషాయం, చెల్లాయి బీర్ తప్ప ఈ అన్న ఏం పుచ్చుకోడు” అన్నాడు నీలు నావంక దీనంగా చూచింది. మాయింట్లో బీర్ ఉంచము. అంతశక్తి లేదు. వెనుక పెళ్ళి కావల్సిన

యిద్దరు చెల్లెండ్లు చదువు పూర్తి కాని వాడు?” యెవరో చెప్పారు, మాష్టారుకు కునికిపాట్లు పడుతున్న హనుమన్లు కనిపించాడు.

“ఒరేయ్!” ప్రశ్న మళ్ళీ అడిగాడు.

“ఏంటిసార్! నీళ్ళంతా ఆపిస్తాదని మీరు అలా అడుగుతారా? నాకేం పని లేదా? తిక్కన్న సిచ్చమ్మ పుట్టేటప్పుడు చూడ్డానికి గుడ్ల నీరు కుక్కుకున్నాడు. అందరు నవ్వారు. మరో రోజు ఇంగ్లీషు క్లాసు అవుతుంది.

“హి ఈజ్ ఎ గుడ్ ఫర్ నథంగ్ పెటో! ఏయోయ్ హనుమాన్లూ! మీ చెల్లె చూడు, ఇంగ్లీష్‌లో నూటికి యెనభై మార్కులు తెచ్చుకుంది. రియల్లీ ఐ లవ్ హర్” అన్నారు. అంటే హనుమాన్లు భోరుమన్నాడు.

“మీరు అంతలా అవమాన పరుస్తారా



మరికొందరేం పిల్లను ప్రేమిస్తారా. .'' అతను కంగారుత్తి ప్రేమకు అ లు దాటించి అల్లరి పడకుండా ఉండేం కు నానా అవస్త పడ్డాడు. అ తరువాత : ను మాష్టమ ఓ ప్రాణంలేని బొమ్మలా ః ం పాఠాలు చెప్పేవాడు మాష్టారు. అ ని తండ్రి కార్య శూరత్వం వల్ల క్లా లు గట్టెక్కేవాడు.

"మెట్రిక్ లో పాసయితే, మాటక గా అనేవాడు హిష్టరీ మాష్టారు, అల టి హనుమాన్లు లేస్తూ పథుతూ, పిల్లనిచ్చే మామ, తండ్రి అవస్తలు పడ్డాక మెట్రిక్ అయిందనిపించాడు. ఆ తరువాత మేన మామ ఊరెళ్ళి పోయాడు. ఇప్పడిలా, ఇతరదేశం వచ్చా డంటే ఆశ్చరంగా ఉంది.

"ఏరా ఆలా కూర్చున్నావ్?''

"ఏం లేదు. సారీ! నాకు పెద్దగా అల వాటు లేదు. ఆందుకే కొంచము ఖంట్లో.

"డ సంట్ మాటర్!'' ఒక సీసా మూత తీసి నాకు యిచ్చాడు.

"ఒరేయ్! ఇండియాతో ఏముందిరా! ఆవకాయ పచ్చడీ. అన్నం. జీవితంఆంటే ఇదేరా? బీర్ త్రాగని వాడు పీర్ రా''.

"అది సర్లే. ఇక్కడికి యెప్పు డొచ్చావ్? ఏం చేస్తున్నావ్?''

"ఒకేసారి యెన్ని ప్రశ్నలు అడిగా వురా? నా సోది చెబితే ఇప్పట్లో తెములదు గాని నీ సంగతి చెప్పు వీడు ఇంత మాట కారి యెలా అయ్యాడు?

"ఏముంది. బి.ఇ. పూర్తి చేసి సంవత్సరం ఉద్యోగాన్వేషణ తరు త పుట్టినంత వరకు అప్పుచేసి మె రికా వెళ్ళాను. అక్కడ ఎమ్. ఇ. చేశాను. అప్పులు తీర్చేడబ్బు కూర్చు ని ఇండియాకు వచ్చాను. ఇదిగో నీలా వి నాన్నగారు ప్రాధేయపడుతుంటే కా న లేక పెళ్ళికి అంగీకరించాను. ఇంటో యిక్కడ చాన్స్ వచ్చింది." నీల క చూస్తూ నవ్వాను.

"పాపం. మానాన్నకు గొప్ప సా ం చేశారు రెండి."

"నో....నో సిస్టర్! మీలాంటి వ ప లభించడము మావాడి అదృష్టము. నిజ గా మీ జంటను చూస్తే అసూయగా ఉం గా రవీ. మన స్నేహితులు యెందరు లే ? ఒక్కరికయినా.... అనొద్దురా. ఆడవా ళ్ళ అందం పొగడ వద్దంటారు."

"భలేవారండీ!" నీల నవ్వుతూ ం బోయింది.

"చెల్లాయ్ నువ్వు కూర్చో. నే ం ముఖ్య విషయము చెప్పాలి. మరి స్త్రీ ం కదా ఇంటికిఅధికారిణి. పురుషుడి దేవ ం దమ్మా....రవీ! అమెరికాలో ఉన్నా , ఇక్కడికి వచ్చావ్. దాచకుండా చెప్పు బ్యాంక్ బ్యాలెన్సు యెంత ?"


నాకు చికా కేసింది, నాకు లేదని ఒక యెత్తి చూపటం ఏం బావుండలా ? బ్యాంక్ బ్యాలెన్సు ఏముంది? ప్రభుత్వ కారుకే అప్పుయి స్తేను.

"కోపం తెచ్చుకోకురా. మనకు ప్ర శికలు, డబ్బు ఆదాయం చేసే పద్ధతు తెలియవు. ఇదిగో ఈ ఫారాలు చూడు... మీరు చూడండి చెల్లాయ్" అంటూ ఏ పారాలు అందించాడు.

"ఇది ఐ. ఓ. యస్. బిసినెస్సు కా తాలురా. చూడమ్మా మన దేవూరన్నావ్?"

"జగిత్యాలండీ" నీల ఆశ్చర్య పోతుంది.

"నువ్వు జగత్యాల బడిలో చదివావు అవునా! ఖర్చు ఏం ఉంది! లేదు. ఇంట్లో అందరితోపాటె భోం చేశావ్ బడికి వెళ్ళావ్. యూనిఫారమ్, ఫీజులు లేవు. రేపు మీకు పుట్టబోయె పిల్లలు అలాకాదు. క్యార్. క్యార్‌మనేటప్పుడే ఖర్చు, ఖర్చు అని విన్పిస్తుంది. ప్రయిమరీవిద్య హైద్రా



బాద్ వంటి పట్నాలలో హైస్కూల్ విద్య లండన్‌లో నే చదువుతామంటా

"ఇంతకి నువ్వు చెప్పే దేదో చెప్పరా?"

"అదే చెబుతున్నాను. అలాంటి ఖర్చులకు డబ్బు కావాలా?"

"కావాలి."

"ఆల్. రైల్. నీ డబ్బు బ్యాంకిలో వేస్తే యెంత వడ్డీ వస్తుంది?"

"ఆరో శాతము."

"నా శ్రాద్ధము. ఆరో శాతం వడ్డీ డబ్బు అమ్మమ్మ పిండాకూటికి సరిపోదు. ఈ ఇంటర్ నేషనల్ ఓవర్‌సీస్ సేవింగ్స్‌లో డబ్బు వెయ్యి. పది సంవత్సరాల నాటికి వడ్డీ అసలుకంటే రెట్టింపు అవుతుందిరా."

"అది నిజమే డబ్బేది?"

"డబ్బంతా కుమ్మరించమని అడగ లేదురా. నెలకు ఇరవై అయిదు పౌండ్లు మినిమమ్ ఇన్వెస్టు చెయ్యాలి. యెప్పుడు నీకు అనుకూలంగా లేకపోతే అప్పుడే మానెయ్యొచ్చు. కట్టినంత డబ్బు వస్తుంది."

"ఏమోరా." ఈ గొడవలు ఇప్పుడెందుకు, కారులోను, అదంతా కానియ్యి."

"దేనిది దానికేరా. నీ వాలకంచూస్తె సంశయిస్తున్నావ్. ఒరేయ్ బాబూ, మన ప్రధానికి కూడా వాటా లున్నాయట్రా? నిక్సన్ యెవరూ అమెరికన్ ప్రసిడెంట్, అతని మొత్తం డబ్బు ఇందులోనే ఉంది. బ్రిటన్ ఎక్స్ ప్రయిమినిష్టర్ హెరాల్డ్ విల్సన్ అల్లుడు ఈవ్యాపారానికి మేనేజింగ్ డైరెక్టరు. ప్రసిడెంట్ నాసర్ టిటో వీళ్ళంతా హానరరీ మెంబర్స్‌రా..." నీల నావంక చూచింది. తరువాత టెన్నిస్ ఆడటానికి మాటిచ్చాం. ఇప్పటికే మిసెస్ దేవిస్ నీలను అపార్థం చేసుకుంది, ఆమె మితభాషి. గర్విష్ఠి అనుకుంటుంది.

"సరే ఉన్న పాటున అయ్యే పని కాదుగా ఆలోచిద్దాం." అన్నాను.

"ష్యూర్! ష్యూర్. అయితే ఆది వారం మాయింటి దగ్గరే లంచ్...."

"కానీ...."

"కానీలు, రూపాయలు కొరకానివి చెల్లాయి. రావల్సింది ఇదిగో ఇటావా రోడ్డులో నాల్గో యిల్లు." అడ్రసు రాసిచ్చి వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు.

"యెవరండీ బాబూ!" నీల నవ్వుతూ చూచింది.

"చెప్పానుగా, పదేళ్ళ తరువాత ఇదే చూడ్డం రిప్వాన్ వింకిల్ మౌంటెన్ అయినట్టు అన్పిస్తుంది. యెంత మారిపోయాడు..."

"అతని మాటకారి తనములో పడి బిజినెస్సు మొదలుపెట్టేవు రవీ. అక్కడ ఉమ, సుధ పెళ్ళిళ్ళు అయ్యాక ఆలోచిద్దాం. పాపం అత్తయ్య యెంత దిగులుగా ఉంటున్నారో."

"నాకు తెలియదా నీలు...." అన్నాను. నిజంగా నా మనసు పొంగిపోయింది. నా స్నేహితులను బంధువులను చూశాను, నూతన వధువులు కోరేవి యెన్నో. బాధ్యతారహితంగా ప్రవర్తిస్తారు. నీల అందుకు విరుద్ధం.

"నీలూ! నిజంగా నీ విశాల హృదయానికి___"

"చాలు. చాలు. ఆరు నెలలు సావాసం చేస్తే అంటారుగాని మీ స్నేహితుడు అర గంటలో ముఖస్తుతి నేర్పాడు.

"ఛ. వాడి దగ్గర నేర్చుకుని అన్నా

నేమిటి. నిజంగా నీ వింత బాధ్య యు తంగా ఆలోచిస్తావని గ ంగా ఉందోయ్...."

"నేను ఆలోచించేలా పరి స్థితులు చేశాయి. పెద్దన్నయ్య పెళ్ళి కాగానే భార్య తరు మరిచి ఇల్లు విడిచిన తరువాత అమ్మ నాన్న ఆహోరాత్రాలు పడిన వేదన యింతా, అంతా కాదు. అక య్య పెళ్ళికి మెంత శ్రమపడ్డారని. నా పెళ్ళి యిలా వారికి శ్రమ లేకుండా జరిగితే యిం దంతే వానికి మీ విశాల హృద యమే కారణం రవీ...." ప్రేమగా నా భ ంపై తల వాల్చింది'

"ఓ మై డియర్...."

"ఓ" వరెగ్గెత్తినట్టే వెళ్లి కెట్ తెచ్చుకుంది.

* * *

ఆదివారం పన్నెండు గంటలు టావా కోర్టులో వాల్గో యింటి ముం గాం. ఎమ్. ఎచ్. మాన్ అనే బోర్డు ంది. నాకు నవ్వు వచ్చింది. కారు పార్ చేసి దిద్దుకున్నాము.

"ఎవరో మాన్ అని ఉంటే! నీల అనుమానంగా చూచింది.

"ఫస్టు క్లాసు ఎం. ఏ. యెంద కూ? మనవాడు, వేశ, భాషలతో పాటు పేరు మార్చుకున్నాడు. వాళ్ళ యింట పేరు మాదిర్కవారు. హనుమాన్. ఎచ్ మాహోయ్" అన్నాను.

"ఎం. ఏలో ఇవి రాసి ఉండవు ండి" అంది ముద్దుగా మూతి తిప్పుతూ. బటన్ నొక్కాము, మరో నిమిషంలో త పులు తెరుచుకున్నాయి.

"రండి .... రండి అలూ ల!" అంటూ కేకలేశాడు. బాబ్బ తో చామనే ఛాయలో ఉన్న అ నాతన యువతి వచ్చింది.

"నమస్కారం అన్నయ్యా."

"నమస్కారం" అన్నాను డిగా.

"అదే విట్రా అలువేలును అలా క్రొత్తగా చూస్తావేం?" నిజమే. ఆ అమ్మాయికి ఈ అధునాతన యువతికి పోలికలే లేవు. ఫెద్దంచు పరికిణాలతో ముద్దబంతి పూలు జడలో ముడుచుకుని. నయాపైసంత కుంకంబొట్టుతో, కాళ్ళ పాంజేబులు, చేతిగాజులు, గల గల లాడించుకుంటూ, నే రేడు పండులా ఉండేది అలువేలు. చేతుల్లేని జాకెట్టు, పెదాలకు, కనుబొమ్మలకు రంగులు వేసు కుని నాగరికతను చాటే అలూ యెక్కడ!

"డాడీ! మా సన్‌డే స్కూల్లో క్రొత్త పాటలు చెప్పారు." అంటూ బిల బిల మంటూ ముగ్గురు పిల్లలు వచ్చారు.

"ఓకె ఏలెన్, సుజీ, పప్పీ .... మీరు అంకుల్, అంటి విష్‌చెయ్యరూ!"

"ఓ, గుడ్ ఆఫ్టర్‌నూన్ అంకుల్" అన్నారు. ప్రేమగా వారి భుజం తట్టాను. అతని యిల్లూ హంగులు చూస్తే అతని జీతం వెయ్యి పౌండ్లయినా నెలకు ఉంటుం దని అంచనావేస్తాం. అతని భార్య క్రొత్తిగా కువెత్‌నుండి తెచ్చిన చీరలు చూపింది. బీరువానిండ ఉన్నాయి. అందో శనగా నీలవంక చూచాను. ఆమె నిర్వి కారంగా ఉంది.

"ఈ క్రాకరీ లండన్ నుండి తెప్పిం చాము. ఈ కర్టెన్ మెటీరియల్ ఈజిప్టిది. ఈ బొమ్మలు జర్మని." అతను కొయ్యటం లేదు. అయినా నాకెందుకో అతని ముందు చాలా కుంచించుకు పోయి నట్టు ఫీలయ్యాను. బయాల్‌జడ్ (G.R.L వాళ్ళిచ్చిన పర్నీచరు, పాతిక పౌండ్లుపెట్టి మామూలుది కార్పెట్టు కొనటానికే ఎంత యాతన అయింది. రవీ .... సుదాకర్. నా పదిపైసలు మీరె కట్టండిరా. మాజిక్ షో అంటే యెంతిష్టమో నాన్న నడిగితే తంతాడు దీనంగా అడిగే హనుమాన్లు ఇతనేనా! యెవరితో చెప్పినా నేనుఅసూయ పడుతున్నాను అనుకుంటారు. విందు కూడా తహతుకు మించిందే.

"ఏరా క్రిష్టియన్ వయ్యావా ఏమిటి?"

"యెందుకు .... ఓమా జేష్టరు పేరు వినా? అదేం లేదురా మామగారు ఏకలవ్వా అని పుట్టారు. యెవరు పిలుస్తారు చెప్పు. అందుకే సుజాత, పద్మిని చూడురా,అక్కడ కాస్త అలా ఉంచేనే లాభం. ఇప్పుడు సండే స్కూలుకు వెళ్ళినందుకు పిల్లలకు బహుమతులు, రెండోది మా అవిడకు పొట్టకోస్తే అక్షరం రాదా! ఏదో తెలుగు స్టైయిల్లో ఇంగ్లీష్ మాట్లాడం నేర్పానా. ఉద్యోగం యెవడిస్తాడు. ఇండియన్ కుక రీస్ అంటూ ఓ కోర్స్ తీపి కాన్వెంటు సిస్టర్ ఉద్యోగం యిచ్చింది. యెవరో మన కోసం పుణ్యాత్ములు రాసిన పుస్తకాలు నాల్గు కొన్నాను. వాటిలోవి బోర్డుపై వ్రాస్తుంది. అరవై పౌండ్లిస్తారు చేదా."

"ఊఁ" అన్నాను వింటూ.

"బై దిబై చెల్లాయి యెక్కడ పని చేస్తుందిరా?"

"ఇంకా యెక్కడా లేదురా టీచింగ్ పోస్టుకు అప్లైయి చేశాం. వచ్చే టర్మ్‌లో చూద్దాం అన్నారు."

## అసలు విషయం

ఒకావిడ వంట మనిషినిపిల్చి యిలాచెప్పింది. "చూడు! రేపు సాయంత్రం మా అత్తగారు ఒస్తోంది. అవిడకు వేపుడు కూరలంటే ఇష్టం. పెరుగు పచ్చ ళ్ళంటే ప్రాణం పులుసులో ముక్కలునిండా ఉండాలి. బెల్లం వెయ్యాలి. మజ్జిగలో తౌరకలు ఉండ కూడదు...."

"చిత్తం—ఆవిడకు ఎలా ఇష్టమో అలాగే చేస్తానండి." అంది వంటావిడ వినయంగా. ఇంటావిడ నివ్వులు కక్కుతూ" అలా చెయ్యొద్దనిచెప్పడానికే నిన్ను పని కట్టుకుని పిల్చింది. తెలిసిందా?"

"వాళ్ళంటే నువ్వు చేతులు ముడుచుకు కూర్చున్నావట్రా!"

"మరేం చేయను?"

"ఏం చేయాలో చెబితే అ ంకాదు. రేపు చెల్లాయిని తీసుకుని ్యటీలో చేర్పిస్తాను....అం బిజినెస్ మా ఆలోచించావా?"

"ఆలోచించడాన్కి ఏముంది నీకు తెలియందేం లేదు, కచ్చితంగా ెటెన్స్ యింటికి పంపాలి. నాకొచ్చే తలు, టాక్సులు కారులోను అన్నీ పోగా, నూటరవై పౌన్లు వస్తాయి, బిజినె లో ఏం ఇన్వెస్టు చెయ్యాలి."

"సరే చెల్లాయి ఉద్యోగంలో చేరాక తప్పించుకోలేవుగా."

"తప్పకుండా నీ విషయం ెప్పనే లేదు." అడిగాను స్త్రీలిద్దరు వం కాలను గూర్చి చర్చిస్తున్నారు.

"మామయ్య కూతుర్ని, మె ్ సర్టిపికెటుని యిచ్చాడు, ఆఫీసులో ్యాను మొదలకొని, ఇన్ష్యూరెంట్ జెంటు వరకు అన్నిరకాల పనులు చేశాను సంపాదన దుంపతెరిగిరి. ఉన్నా, లేకపో యినా, అనుభవము మాత్రము కావల్సినంత సంపాదించాను. అప్పటికే ఇద్దరు పిల్లల ఇలా లాభంలేదని, వ్యాపారం మొదలు ాను. అందులో నానా గల్లంతులు. అప్పుడే ఒక మిషనరీ పాధర్‌తో పరిచయమ ందిరా. నీకు చెప్పడానికేంగాని అతని బ హీనత కనిపెట్టి కాకాపట్టాను. కాళ్ళు త్తాను, హిందూ ధర్మాన్ని తిట్టాను. పాధ చాలా సంతోషించాడు, అతనిది ఏ శమో చెప్పలేదుకదూ, వెస్టు ఆఫ్రికాలో 'సీరాలూన్' అతను పక్కా పర్మిటు, ్యసేజ్ తెప్పించాడు."

"ఏం పని చేశావురా? చదువు చెప్ప లేదని తెలుసు..." అన్నాను.

"వినరా మనదేశంలో నాయ లను ముఖస్థితితో ఉబ్బేసి పనులు గ పుకోవచ్చు. వీళ్ళు అంతకంటే తిక్కలాళ్లురా. మనకేం రాకపోయినా, వాడన్నదానికి ఇమెనే అంటే చాలు. పొంగిపోతారు. మన డిగ్రీతో బయటికి పోవటం సాధ్యం కాదు. ఆయనతో వచ్చాను. అక్కడ నా పని సినిమాలు చూపించడం, ఆటలు ఆడించడము. ఇండియన్ ఫిలాసఫీఅంటూ ఓ పిరియడ్ తీసుకోపటం, ఫ్రీ క్వార్టర్స్



హాయిగా సంవత్సరం గడిపాను. ఈలోగా నాల్గు రకాల మనుషుల్ని కలుసుకుని నాల్గురకాల విషయాలు చర్చించాను, జాంబియాను గూర్చి తెలుసుకున్నాను.అప్పటికే ఇంగ్లీష్ ధారాళంగా మాట్లాడటమువచ్చు. ఓ పంజాబీ మిత్రుడి ద్వారా, ఐ. ఓ. ఎస్‌లో చేరాను. ఆ బిజినెస్ పేరుతో, మిషనరీని వదిలాను. నాకు బిజినెస్ చూపించిన స్నేహితుడే, డిగ్రీ తెచ్చుకునే మార్గం చూపాడు. అదంతా అడక్కు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిల్‌లో క్లర్కుగా పని చేస్తూ ఈ వ్యాపారం చేస్తున్నాను."

"వ్యాపారం సాగుతుండగా మళ్ళీ ఈ గోలెందుకు?ప్రభుత్వం అనుమతించిందా" సందేహంగా అడిగాను.

"నువ్వు అమెరికా వెళ్ళి దండుగరా. లోకజ్ఞానము లేకపోయాక ఏ దేశంలోనైనా న్యాయం, చట్టం, నిజం అన్నవాడు సుఖపడ్డాడుట్రా! ప్రభుత్వ అనుమతి యెవడిక్కావాలి. మా ఆవిడ పేరున వ్యాపారం సాగుతుంది. ఇక్కడ ఎంత సంపాదించినా, అద్దెలు మిగులుతాయి. ఏదో గవర్నమెంటు జాబంటూ ఉంటే ఫ్రీ.... అంటే నామినల్ రెంటుతో ఇల్లు దొరుకుతుంది. నాకు నిజాయితీ, నీతి అంటే నమ్మకం లేదురా, మనకు ఉపకరించే మార్గమే నిజాయితీ, లాభసాటిగా ఉండేదే నీతి. ఈ జీవితం ఓ నాటకరంగం అన్నాడురా ఓ కవి. అక్షరాలా నిజం. ఒక పాత్ర నటించేటప్పుడు యెన్ని పాత్రలయితేనేం? అప్పుడే క్యారెక్టర్ యాక్టర్లమవుతాంరా" ఏమంటాను! అతనన్నది నిజమని అతని జీవితమే చెబుతుంది. ఒకటి మాత్రం నిజం అందరము అలా కాలేము.

"ఆలూ కాఫీ" కాఫీ త్రాగి బయటికి వచ్చాం.

చెల్లాయి రేపు వస్తాను తొమ్మిదింటికి రడీగా ఉండు" అన్నాడు. ఇంటికి తిరిగి వచ్చాము.

ఏదో సరదా కొద్ది వేషం మార్చినా అలువేలు మనసు మంచిదే రవీ...."

"అయితే ఈ రోజు యెక్కడో వర్షం పడుతుంది." నవ్వాను.

"ఎందుకు!"

"ఒక స్త్రీని మెచ్చుకోవటమా! యెంత చిత్రము".


"గొప్ప సూత్రాలే లెండి." అన్న డ్రస్సు మార్చుకోవటానికి గదిలోకి వెళ్ళా. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి నీల యెదురు వచ్చింది. ఆమె ఉద్యోగంలో చేరిందని వాలకమే చెబుతుంది.

"కన్‌సంజీ స్కూల్లో చేరానండి", అన్నది.

"ముఖం చూస్తూనే తెలుస్తుంది బెజవాడ బండి...." అన్నా ఆమె ముఖం పైకి యెత్తుతూ.

"మీ బ్రదరున్నాడే .... ఖాటోయ్ తడుము కోకుండా కోతలు కోస్తాడు. ఎడ్యుకేషన్ ఆఫీసరు దగ్గరకు తీసుకెళ్ళి నాగురించి చెప్పాడు, నాకు దశ ప్రారంభం అయింది. మిషనరీ వాళ్లు నాకు ఉద్యోగం ఇవ్వటానికి రడీగా ఉంటే నాలాంటి కాండిడేట్ ప్రభుత్వ పాఠశాలలో యెంతో అవసరం కాబట్టి....ఓ తండ్రో! ఏం మాటలు"

"మొత్తానికి నీ ఒంటరి తనం వదిలపోయింది." అన్నాను. ఎండొాలలో హనుమాన్లుకు తెలియని వారంటూలేరు. 'అతని పేరు మాకెప్పుడో తెలుసు. పేరును బట్టి నార్దిండియన్ అనుకున్నాం.' అన్నారు




కొందరు. నీలజీతం రావటానికి నా ెనెలలు పట్టింది. అందుకని నా ఐ. ఓ. ఎ చిజ వెస్ తాత్కాలికంగా మూలబడి . నా కొలీగ్స్ను, తెలిసిన వారిని పట్టి నె , నెలా కొంత పెట్టుబడి పెట్టించాడు.

"ఏదోరా ఇంకా రెండు మూడు సంవత్సరాలుండి వెళ్ళిపోతాను వ మామ గారు వృద్ధులవుతున్నారు. మలక్ పేటలో ఇల్లు కొన్నాం. మా యిద్దరమ్మాయ పేర ప్లాట్లు కొన్నాం. మా ఊర్లో పొలం కొన్నాను. అది పెద్ద సారవం మైంది కాదు. నాగార్జున సాగర్ పొలంకో ేటే ఏ గొడవా ఉండదు. వెళ్ళేటప్పుడు పంచ మంతా ఏదో విధంగా టూర్ చేయ రా." అన్నాడు.

"మారుషస్, డర్బన్ దక్షిణా కాలో ఉన్న మఠాలకు రాస్తున్నావ్. నైనా ప్రచారం చేస్తావా?"

"అంత ఓపిక ఎక్కడేడ్చిందిరా. మూడ్డా నికి వెళతాం అంటే అంతా మన ఖర్చే. లైవ్లీహుడ్ సొసయిటీ ద్వారా వె ష్ణైరాజ భోగం....అలా చూస్తావేంరా, అవస రాలకు మతాలు మారుస్తాననా?....మన నా కులు పార్టీలు మార్చిందానికన్నా అ ్యాయ మంటావా?"

"అది కాదురా. న్యాయమో, అన్యా యమో నీ అంత గుండె ధైర్యం దురా అందుకు ఆలోచిస్తున్నాను." అ ్ను. నిజంగా కొందరు మనకు కొ కుడు వదరు.

"రవీ: ఇదిగో,'! నీల తన నాల నెలల జీతం తెచ్చి నా చేతిలో పెట్టింది.

"నీ దగ్గరే ఉంచు...."

"ఏం?" ఈసారి కళ్ళల్లో షం కన్పించింది.

"ఊర్కోనే, నీకు కావల్సిన రలు కొనుక్కోరాదూ."

"నాకు చీరలు కావాలని యె ుడు చెప్పాను మహాశయా?"

"చెప్పావని కాదు....యెలా చెప్పాలో తెలియలేదు.

"టి. వి. కొందాం. మిగిలిన డబ్బుతో వ్యాపారం ప్రారంభించండి. పాపం నాల్గు నెలల నుండి ఆశపెట్టారు మాన్‌గార్కి".

"అలాగే నీలూ. రాత్రకి వెళాం." అన్నాను. గర్వంగా చూస్తూ. నిజంగా నీల ఒకదేవతలా కన్పించి. అప్పుడే హడా వుడిగా వస్తూ మాన్ కన్పించాడు పిలువ టానికి తేలికని నేను అలాగే పిలుస్తున్నాను.

'రవీ! నాయింట్లో ఉన్న వస్తువులు ఆక్షన్ సేల్‌లో పెడుతున్నానురా. నీ కేవ యినా కావల్సి ఉంటే తీసుకో." నేను ఆశ్చర్యపోయాను, దేశం వదిలి వెళ్లేవాడే తమ వస్తువులు అక్షన్ సేల్‌లో పెడతారు. మన దగ్గరిలా మసిగుడ్డా, విసనకర్రా జాగ్రత్తగా తెచ్చుకోరు. వారం రోజులకు దేశం వదులూమనగా, ఆక్షిన్ కంపెనీలుం టాయి. వారికిస్తే, యింటిలో ఆక్షిన్‌చేసి కొన్న వాడు ఛాతారాయించినా, అమ్మిన వాడికేం పట్టదు. అదంతా కంపనీ చూచు కుంటుంది. అమ్మిన ధరలో పదిహేను శాతం తీసుకుని, అప్పటికప్పుడు డబ్బి యిస్తారు కంపనీవారు. నేనింకా ఐ ఓ.ఎస్, బిజెనెస్ గూర్చి వచ్చాడని అపోహ పడ్డాను.

"అదేం?"

"వచ్చేవారం నేను డర్బన్ వెళాతాను. అటునుండి యెటు వెళ్లేది తరువాత రాస్తాను.' అన్నాడు. "మనలో మాట నేను వెత్తుసట్టు యెవరితోను అనకేం,'.

"అంత తొందరగా వెళ్తున్నావేం?".

"అదంతేరా. యెక్కడెంత రాసిపెట్టి ఉందో అంతే వేదాంతిలా మాట్లాడినాడు" అప్పడే నాకు టూల్ వచ్చింది. తనకు కావల్సిన సామానులేవో నీల వెళ్ళి తెచ్చు కుంది. విందుకూడా చేశాం.

'నీలా! రేపు సెలవు కప్లయి చేయి. ఏర్‌పోర్టుకు వెళ్ళాం'. అన్నాను,

"యెందుకురా. అన్నింటికన్నా ముఖ్యము"మనుద్యోగం అభ్యంతరం తెలి పాడు మాన్ మర్నాడు వెళ్ళిపోయాడు.

"వారంరోజులు గడిచాయి. మాకొలీగ్ ఒకడు నీవ్స్ వీక్లి పట్టుకొచ్చాడు. ఆతృతగా చదివాడు.

"మిస్టర్ రవీ, విచారకరమైన వార్త" అన్నాడు ఇంగ్లిషులో.

"ఏమిటి?" అడిగాను.

"ఐ. ఓ. ఎస్. వాళ్లు దెబ్బతిన్నారట. ఇన్వెస్టు చేసిన వారికంతా నష్టమే. ఇదిగో చూడు." ఆ వ్యాసం గబాగబా చదివాను. అపుడర్థమైంది అంత తొంధరలో అతను యెందుకు వెళ్ళిపోయింది.

"అలా అయిపోరు, యెంత ఇన్వెస్టు చేశారేం?" ఒకరడిగారు. అందరూ పనులు వదిలి అక్కడికి చేరారు.

"భాగానే చేసి ఉంటారు. మనలాం వారిచేతే రెండేసి వందల పౌన్లు కట్టించి మనిషి. తన స్నేహితుడిని వదులుతాడా?'

"మాసాను భూతి మీకు రవీ?' మరొకరన్నారు, నవ్వుతూ.

"అక్కరలేదు. నేను ఒక్క ఇంగ్లీ (10 పై.) కూడా ఇన్వెస్టు చెయ్యలేదు,' అన్నాను. అందరూ ఆశ్చర్య పోయారు

"అయితే ఇది మునిగి పోయేద ముందే తెలుసన్న మాట." అంద ముఖాలు కోపాలతో జేవురించాయి,

"అదేం కాదు. ఫారాలు వగైర నింపడం అయింది. నా మిసెస్ సాల కోసం యెదురు చూస్తూ, ఆలస్య చేశాము." నచ్చ చెప్పాను.

"మీరు అదృష్ట వంతులు మాదంత గంగలో మునిగినట్టే" జోషి మూ ముడుచుకున్నాడు.

"యెవడి కోసం! యెన్ని కబుర్ల చెప్పాడు, వెళ్ళి అడుగుదాం" ఒకతన ఆవేశంగా లేచాడు.

"అతను లాస్ట్ వీక్ వెళ్ళిపోయాడు' అన్నాను మెల్లగా. నేను జీవితంలో సిగ్గ పడిన క్షణమేదయినా ఉంటే అప్పుడే.

"ఆఁ...." అందరు తెల్ల మొహాల వేశారు.

"అవును. సామాన్లు అమ్మాడు" ఒక తను ఆత్రంగా చెప్పాడు యెంధుకంటే భార్యా పిల్లలని ఇంటికి పంపిస్తానన్నాడు. ఇక్కడ చదువు కాపటం లేదుట, అతను వెళ్ళి పోయాడన్న మాట".

"ఓరీ దేవాంతకుడా! "వారం పది రోజు ఎండోలా సిటీ అంతా గగ్గోలుగా ఉంది. ప్రతి భారతీయుడి నోట ఒకేమాట.

"కంపెనీ, మళ్ళి ఏజెంటు, గ్యారంటీ యిస్తుందని కోశాడే,"

"అతన్ని అనేదేమిటి! చదువుకున్న మూర్ఖులం అందరం డబ్బు కాశపడ్డాము. ఒక నెల ఆలస్యం అయితే కొత్త రూల్స ప్రకారం సడీ తగ్గిపోతుందన్నాడే" ఒకరు నిట్టూర్చారు. వీక్ ఎండ్స్‌లో ఇంట్లో ఉండ టమే మానేశాము. జనం కామెంట్ వినవేక.

నీల ఒక బ్రిటిష్ దంపతులతో బడి నుండి ఇంటికి వస్తుంది. ఆ రోజు అయి దవు తున్నా రాలేదు. నాకు ఆందోళన గానే ఉంది. రెండింటికే పని అయిపో తుంది చెప్పుకోదగ్గ స్నేహితులు లేరు సిగరెట్టు కాలుస్తూ, ఆలోచించాను.. నెమ్మదిగా ఆమె బడికి వెళ్ళాను కొంధరు విద్యార్థులు గ్రౌండులో ఆడుతున్నారు. ఆమెగాని మరే టీచర్‌గాని కన్పించ లేదు. ఒక గుజరాతి అమ్మాయిని పిలిచి అడిగాను.

"ఆమె. మిష్టర్ ఏలీసన్‌తో వెళ్లి పోయిందండి" నా గుండెలో రాయి పడింది. ఇక్కడి రేప్ కేసులు తరుచుగా వింటుంటాం. కాంగో బార్డరులోఉన్నాం. కారు దొంగతనాలు, రేప్స్ కామన్. ట్రాఫిక్ రూల్స్‌కూడా పాటించక విల్లీసస్ యింటికి వెళ్ళాను.

"తనను ఇండెపెండెన్స్ రోడ్డురో వదిలేయమంది వది లేశాం. అటు నుండి ఆ రోడ్డు అంతా వెతికాను. నాకు ఏం తోచటం లేదు. దూరంగా నీల కట్టుకున్న చీరలాంటివే కన్పించి, అటు పరుగెత్తిం చాను కారును, ఆమే. నాకు ఆనందం కోపం ఒక్కమ్మడిగా వచ్చాయి.

"నీలా...." నడుస్తుందల్లా ఆగి నా వంక చూచింది. నేంటవేంచ్చి తీసిన తలుపు గుండా కార్లో యెక్కింది,

"బాగా అప్‌సెట్ అయ్యావా రవీ?"

"యెంత నెమ్మదిగా అడుగుతుంది చూడు" యెలా కోపగించు కోవాలో తెలియలేధు. నీల సెన్సిలెస్‌గా యెప్పుడూ ప్రవర్తించదు, ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుంది.

'సారీ డార్లింగ్ బడిలో మీ స్నేహి తువి మూలకంగా, శాంతి లేకుండా పోయింది. ప్రతివాడూ ఏదో అంటారు. చికాకు యెత్తింది వెంటనే, ఆదే మంటతో ఎడ్యుకేషన్ అఫీసర్ దగ్గరకెళ్ళాను. ఆ బడిమండి ట్రాన్స్‌ఫర్ చెయ్యక పోతే రిజైన్ చేస్తానని, అన్ని విషయాలు నచ్చ చెప్పాను, ఇదివర అయింది. ఒక నిజం తెలుసుకున్నాను రవీ, మనుషుల్ని అబద్ధం చెప్పి నమ్మించినంత త్వరగా నిజం చెప్పి నమ్మించలేం" అన్నది.

"ఇంతకీ ట్రాన్స్‌ఫర్ చేశాడా?"

"అడల్ట్ ఎడ్యుకేషన్ సెంటరుకు చేశాడు. వెంటనే మీ ఆఫీసుకు ఫోన్ చేశాను. వెళ్ళి పోయారని తెలిసింధి. యెవరినీ లిఫ్టు అడిగడానికి మనసు అంగీకరించ లేదు.

"ఈ టైములో వాక్ చేయడం యెంత ప్రమాదం మళ్లీ యెప్పుడూ ఇలాంటి రిస్క్ తీసుకోకు. రేపటినుండి యెవరితో రావాలి, ఈ దేశంలో ఇదో గోల, స్వంత వాహనము లేకపోతే గోవిందా. నీలూ నీవు లైసెన్స్ తెచ్చుకుని కారు తీసుకో నేను స్కూటర్ కొంటాను.

"చూద్దాక" అన్నది మావాడు యెంత పని చేశాడు,

మరో నాల్గు నెలలుగడిచాయి. మాన్ ఉత్తరం మాత్రం రాలేదు. నీలకు ఇప్పుడు ప్రసవించే రోజులు ఆమె నీర సంగా నవ్వుతూ ఓ మాగజైన్ తెచ్చింది.

"ఇతను మీ స్నేహితుడేనా:" ఆశ్చ ర్యంగా చూచాను. మిష్టర్ హనూ. భారతీయుల గర్వకారణమైన ఫిలాసఫర్ కాలి ఫోర్నియాలో. రిసర్చి స్టూడెంట్స్‌కి సహాయం చేస్తున్నాడు...." ఇంకా చాలా ఉంది యెంత మందిలో ఉన్నా యిప్పుడు మాత్రం మాన్‌ని గుర్తు పట్టగలను.

"ఆతనే నీలా! అమెరికాయెలా చేరాడు?

"ఇంకెలా యెగిరి...." నవ్వుతూ వెళ్ళిపోయింది. నిజమే. హనుమాన్లువంటి మనుష్యులు యెగరగల సమర్థులే నిజంగా నీతి విజాయితికి విలువెక్కడ? అయితే అందరూ హనుమాన్లులా చేస్తారా? చెయ్య లేరు. మోపం చెయ్యటం ఒక ఆర్ట్, ఇలా బ్రతకటమా ఆర్టే కట్టెపలే అన్న లోకోక్తి మరిచి పోవాలా! నాకేం తోచడం లేదు. ప్రపంచమే అలా నడుస్తుంది.

"అమ్మా పిడికెడు బిక్షం........" అంటూ అసహాయుడైన బిక్షగాడు అరిస్తే కసిరి కొడుతాం. అదే రుద్రాక్ష మాలతో ఇహలోక. పరలోక బాధలకు ముక్తి కల్గింప చేస్తానంటే సత్కరిస్తాం సన్మా నిస్తాం. ఆది చూచే కొందరు బ్రతక నేర్చారు నిట్టూర్పు వదిలాను. ఆస్తి అమ్మి. అహోరాత్రాలు కష్టపడి తిని తినక నా దగ్గర ఏం ఉంది? నిశ్చింత అంతకు మించి ఏం లేదు' *

సమర్పణ ఐ. ఓ. యుస్ లో దెబ్బతిన్న సహోదరులకు)